SAKSHI - 12-02-2017

# 'అమరరాజా'లో సెయింటాన్స్ విద్యార్థులకు ఉద్యోగాలు

చీరాల :

సెయింటాన్స్ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అమరరాజా కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు శనివారం తెలిపారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల్లో శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు సెయింటాన్స్ విద్యార్థులు 40 మంది హాజరు కాగా నలుగురికి ఉద్యోగాలు లభించాయని చెప్పారు. ట్రిపుల్ఈ విద్యార్థులు పి.శ్యామ్, టి.పవన్, మెకానికల్ విద్యార్థులు ఇంతియాజ్, పి.ఇమ్రాన్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.జగదీష్ తెలిపారు. ఏడాదికి రూ.1.50 లక్షలు వేతనం అందిస్తారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి పూర్ణచంద్రరావు, హెచ్ఓడీలు, విద్యార్థులు అభినందించారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో సెక్రటరీ, ప్రిన్సిపాల్

Andhra Bhoomi - 12-02-2017



నియామకం పొందిన విద్యార్థులతో సెయింటాన్స్ కళాశాల యాజమాన్యం

# ప్రాంగణేతర ఎంపికల్లో నియామకం పొందిన విద్యార్థులకు అభినందనలు

12.2 AB

చీరాల, ఫిబ్రవరి 11: అమరరాజా కంపెనీచే బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ఇటీవల ప్రాంగణేతర ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో స్థానిక సెయింటాన్స్ ఇంజినీరింగ్ కళశాలకు చెందిన నలుగురు.విద్యార్థులు నియామకం పొందినట్లు కార్యదర్శి వనమా రామకృష్ణారావు తెలిపారు. వివిధ కళాశాలల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు రాత పరీక్షకు హాజరయ్యారు. సెయింటాన్స్ నుంచి 40 మంది హాజరుకాగా వారిలో నలుగురి నియామకపత్రాలు అందినట్లు తెలిపారు. ఎంపికైన వారిని ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల ఇన్‌చార్జి ప్రధానాచార్యులు డాక్టర్ కె జగదీష్‌బాబు, ఫిరోజ్‌ఖాన్, నియామక అధికారి ఎన్ పూర్ణచంద్రరావు అభినందించారు.

EENADU - 12.2.2017

# ఉద్యోగాలకు నలుగురి ఎంపిక

చల్లారెడ్డిపాలెం(వేటపాలెం), న్యూస్‌టుడే: ఇటీవల గుంటూరు జిల్లా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో అమర రాజా బ్యాటరీ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన నలుగురు పాలిటెక్నిక్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు సెయింట్ఆన్స్ కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు తెలిపారు. ఈ విద్యార్థులను ఇన్‌ఛార్జి ప్రధానాచార్యుడు కె. జగదీష్‌బాబు, పాలిటెక్నిక్ బాధ్యులు ఫిరోజ్ ఖాన్, ఎంపికల అధికారి పూర్ణచంద్రరావు తదితరులు అభినందించారు.



ఉద్యోగాలకు ఎంపికైన వారితో కళాశాల ప్రతినిధులు

Andhra Jyothi - 12.2.2017

# ప్రాంగణ ఎంపికల్లో నలుగురికి ఉద్యోగాలు

AJ

చీరాల : చీరాలలోని సెయింట్ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న నలుగురు విద్యార్థులకు అమరరాజా కంపెనీలో ఉద్యోగాలు లభించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావులు తెలిపారు. శనివారం స్థానిక కళాశాలలో వారు మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రాంగణఎంపికల్లో పి.శ్యామ్, టి.పవన్‌కుమార్, ఎస్కే.ఇంతియాజ్, పి.ఇమ్రాన్ ఉద్యోగాలు సాధించారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్‌బాబు తెలిపారు. అనంతరం ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఇన్‌చార్జి ఫిరోజ్, అధ్యాపకులు, విద్యార్థులు వారిని అభినందించారు.

PRAJASAKTHI - 12.2.17.

# నలుగురు 'సెయింట్' విద్యార్థులకు ఉద్యోగాలు

12.2.

ప్రజాశక్తి-చీరాల

అమర రాజా కంపెనీలో సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల్లో ఆఖరి సంవత్సరం చదువుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు అమరరాజా కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో నలుగురు విద్యార్థులు పి శ్యాహ, టి పవన్‌కుమార్, ఎస్కె ఇంతియాజ్, పి ఇమ్రాన్ ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్‌బాబు, పాలిటెక్నిక్ ఇన్‌ఛార్జి ఫిరోజ్‌ఖాన్, ప్రాంగణ ఎంపికల అధికారి ఎన్ పూర్ణచంద్రరావు అభినందించారు.